# “వసూల్ రాజా” పై ఆరోపణలు




- **ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులపై కన్ను?**
- **అమాయకులు,నిరక్షరాస్యులైన పేదలే లక్ష్యం**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,తొర్రూర్ ప్రతినిధి(సాంబ పస్తం) జూలై10:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశగా ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం, కొందరు నాయకులకు మాత్రం “కనక వర్షం” కురిపిస్తోందన్న ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.అమాయకులైన, నిరక్షరాస్యులైన పేదలనే లక్ష్యంగా చేసుకొని, ఇళ్లు ఇప్పిస్తామంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతు న్నారన్న వదంతులు విస్తృతంగా వ్యాపిస్తున్నాయి. తాజాగా మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలో వెలుగుచూసిన ఒక ఘటన ఈ ఆరోపణలకు మరింత బలం చేకూర్చింది. మండల కేంద్రానికి చెందిన ఒక వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన బాధితుడు వాగ్వాదం చేసినట్లు సమాచారం. ఇల్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చి, నిరక్షరాస్యుడైన ఒక వ్యక్తి నుంచి కొంత సొమ్ము వసూలు చేసిన రోజుల తరబడి నాటకాలు ఆడటంతో మోసపోయామని గ్రహించిన బాధితులు ఆగ్రహంతో ఈ చర్యకు పాల్పడినట్లు తెలుస్తోంది.**ప్రభుత్వం, పార్టీ విచారణ జరపాలని డిమాండ్:** ఇందిరమ్మ ఇళ్లకు నిజమైన లబ్ధిదారులైన పేదలు ఇలాంటి చేదు అనుభవాలను ఎదుర్కొంటున్నారని, వారి ఆశలను కొందరు స్వార్థపరులు సొమ్ము చేసుకుంటున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిస్తుందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తక్షణమే సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక గ్రామ ప్రజలు గట్టిగా కోరుతున్నారు.ఇది కేవలం చిన్నగూడూరు సంఘటన మాత్రమేనా, లేక రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇలాంటి “వసూల్ రాజా”లు మరికొందరు ఉన్నారా అన్నది తేలాల్సి ఉంది. ఈ ఆరోపణలపై విచారణ ఎలాంటి మలుపు తిరుగుతుందో చూడాలి.